తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, నిమూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టులు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్లు ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

teenmaardesk@gmail.com

తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

పాతబస్తీకి పరుగులు పెట్టనున్న మెట్రో రైలు

మార్చి 7న శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో..

ములుగు | సంపుటి : 02 | సంచిక : 319 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 4 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

పెద్ద ప్రాజెక్టులు కట్టినప్పుడు చిన్న సమస్యలు రావడం సహజం

మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్‌పై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

నోట్లో పన్ను పాడైతే చికిత్స చేసుకుంటాం కానీ మొత్తం పళ్లు పీకి వేసుకోలేమంటూ విమర్శలు

.. వివరాలు 2లో

మొదటివారంలోనే మండిపోతున్న ఎండలు

అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచనలు

రాష్ట్రంలోని సగం జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 37 డిగ్రీల సెల్సియస్ నమోదు

అత్యధికంగా నమోదైంది 39 డిగ్రీల సెల్సియస్

నేటి నుండి 5రోజులపాటు పెరగనున్న ఉష్ణోగ్రత

తెలంగాణ రాష్ట్రంలో వేసవి ప్రారంభం కాకముందే ఎండలు మండిపోతున్నాయి. మార్చి మొదటి వారంలో వేడి విపరీతంగా పెరిగింది. రాష్ట్రంలోని సగం జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 37 డిగ్రీల సెల్సియస్‌ను దాటుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

తెలంగాణ బ్యూరో, మార్చి 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని సిద్దిపేట, ములుగు, వనపర్తి జిల్లాల్లో అత్యధికంగా 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్, ఖమ్మం జిల్లా మధిర, జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రం, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి, ములుగు జిల్లా తాడ్వాయి

మిగతా 2 లో

కాళేశ్వరం నిర్మాణ అధ్యయనానికి ప్రత్యేక కమిటీ

నాలుగు నెలల్లో ఎన్డీఎస్ఏకు రిపోర్టు సమర్పించనున్న కమిటీ

బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలను అన్ని కోణాల్లో పరిశీలించాలని కోరిన ఎన్డీఎస్ఏ

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్లు, నిర్మాణాల అధ్యయనానికి కమిటీని నియమించింది నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ. సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ చైర్మన్ గా ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఖ.జ. విద్యార్థి, =. పాటిల్, శివ కుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్, అమితాబ్ మీనాలను కమిటీ సభ్యులుగా నియమించింది.

తెలంగాణ బ్యూరో, మార్చి 03 (తీన్మార్ న్యూస్): మూడు బ్యారేజీల డిజైన్లు, నిర్మాణాల తీరును, డ్యామేజీకి గల కారణాలను పూర్తి స్థాయిలో పరిశీలించనుంది కమిటీ. వచ్చే నాలుగు నెలల్లో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి రిపోర్టు సమర్పించనుంది ఈ కమిటీ. మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగిపోవటంతో అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై సమగ్రంగా విచారణ జరపాలని ఫిబ్రవరి 13న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. మూడు బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలను

మిగతా 2 లో

నగరంలో సున్నా కరెంట్ బిల్లులకు రంగం సిద్ధం

200 యూ.లోపు విద్యుత్తు వాడకం ఉన్న వారికి రానున్న జీరో బిల్లు

ఈ మేరకు బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు

.. వివరాలు 2లో

ఇద్దరు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల పేర్ల ఖరారుకు

తెలంగాణ భవన్‌లో సమీక్షా

బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కోసం వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశం

కరీంనగర్ భారీ బహిరంగ సభపైన కేసీఆర్ చర్చ

హైదరాబాద్, మార్చి 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ భవన్ లో కరీంనగర్, పెద్దపల్లి నియోజకవర్గాల నేతలతో కేసీఆర్ ఆదివారం సమావేశం అయ్యారు. కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ స్థానాలపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్, పెద్దపల్లి నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. బి.వినోద్ కుమార్, కొప్పుల ఈశ్వర్ పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ నెల 10వ తేదీన కరీంనగర్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభపైన కేసీఆర్ చర్చించారు. జన సమీకరణ, ఏర్పాట్లకు సంబంధించి దిశానిర్దేశం

మిగతా 2 లో

జాకారం గట్టమ్మ దేవాలయంలో ముదిరాజ్‌లే పూజారులు

హైకోర్ట్ ఉత్తర్వులను అధికారులుఅమలు పరచాలి

మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్

ములుగు, మార్చి 03 (తీన్మార్ న్యూస్): గత 8 దశాబ్దాల క్రితం మేడారం సమ్మక్క సారక్క జాతరకి వెళ్ళే దారిలో ములుగు జిల్లా, మండలంలోని జాకారం గ్రామంలో వెలసిన గట్టమ్మ దేవాలయంలో ముదిరాజ్ లే పూజారులుగా ఉండే వారు అని చరిత్ర చెపుతున్న సత్యం అని దానిని కోర్టుకు సమర్థించి ఉత్తర్వులు కూడా ఇచ్చిందని ఆదివారం మెపా మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ములుగుకు విచ్చేసి గ్రామ ముదిరాజ్ ల సమక్షంలో మాట్లాడారు. అనంతరం జాకారం గ్రామ గట్టమ్మ ముదిరాజ్ (తెనుగు) పూజారుల

మిగతా 2 లో

గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం కేసులో ట్విస్ట్

జాయింట్ డైరెక్టర్ హస్తం ఉన్నట్టు గుర్తించిన ఏసీబీ అధికారులు

బిల్లు చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడ్డ కేసులో ఊపందుకున్న విచారణ

లుకౌట్ నోటీసు జారీకి సిద్ధమవుతున్న ఏసీబీ అధికారులు

2

సమ్మక్క తల్లికి చీటి రాసిన భక్తురాలు

వివరాలు 2 లో..

కోరిక తీర్చాలని కోరిన మహిళ

హుండీలో నగదు, బంగారంతోపాటు ఓ మహిళ కోరిక చీటి

317 హుండీల లెక్కింపు పూర్తి

హుండీల ద్వారా రూ.9.60 కోట్ల ఆదాయం : ఈవో రాజేంద్రం

ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 25వేల ఉద్యోగాల భర్తీ

భవిష్యత్తుల్లోనూ ఉండనున్న ఉద్యోగాల నోటిఫికేషన్లు

ఆర్థిక ఇబ్బందులు అధిగమించి 1వ తేదీన ఉద్యోగులకు జీతాలు

ఖమ్మం మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

ఖమ్మం, మార్చి 03 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ఆయన మీడియా సమావేశంలో

మిగతా 2 లో

2 లో..

నగరంలో కొరడా ఝుళిపించిన డ్రగ్ కంట్రోల్ అధికారులు

రెండు జిల్లాల్లో ఆకస్మిక తనిఖీలు

నకిలీ మందుల, తప్పుడు ప్రకటనలు ఇస్తున్న షాపులపై అధికారులు దృష్టి

ఓయూలో విద్యార్థుల ఆందోళనలు

డీఎస్సీలో పోస్టులు పెంచాలని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న విద్యార్థులు

విద్యార్థులను అరెస్ట్ చేసిన పోలీసులు

శాంతియుతంగా నిరసన చేస్తున్నా అరెస్టు చేయడం ప్రజాపాలన కాదని మండిపడ్డ విద్యార్థి నాయకులు

2

మొదటివారంలోనే మండిపోతున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి

మండలంలో 38.9 డిగ్రీలు, భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, రాత్రి ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆదివారం నుంచి గురువారం వరకు ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని ఎండ నుంచి రక్షణ దుస్తులు ధరించాలని చెబుతున్నారు. నీరు ఎక్కువగా తాగాలని, డీహైడ్రేషన్ కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒక మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని యానాంలో దిగువ ట్రోపో ప్రాంతంలో ఆగ్నేయ దిశలో గాలులు వీస్తున్నాయని చెప్పారు. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రాలో పొడి వాతావరణం ఉంటుందని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. తేలికపాటి నుంచి ఓ మోస్తరు పొగమంచు కురుస్తుందని చెబుతున్నారు. ఉత్తర కోస్తా ఆంధ్రలోనూ పొడి వాతావరణం ఉంటుంది. రాయలసీమలో కూడా పొడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఒకటి రెండు చోట్ల పొగమంచు కురిసే అవకాశం ఉందన్నారు. దక్షిణ కోస్తాలో కూడా పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక స్టీల్ కాస్టింగ్ ప్రారంభం కావడంతో కూలర్లు, ఏసీల మరమ్మత్తు చేసుకునేందుకు ప్రజలు బిజీ అయ్యారు. అలాగే చల్లటి నీటి కోసం వాటర్ కూలర్లు, ఫ్రిజ్ లను కొనుగోలు చేస్తున్నారు.

కాళేశ్వరం నిర్మాణ అధ్యయనానికి ప్రత్యేక కమిటీ

మొదటి పేజీ తరువాయి

నిపుణుల ఆధ్వర్యంలో అన్ని కోణాల్లో పరిశీలించాలని ఎన్డీఎస్ఏ కోరింది. ప్రభుత్వ విజ్ఞప్తికి స్పందించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మూడు బ్యారేజీలపై కమిటీ వేస్తూ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. బ్యారేజీలను పరిశీలించి కుంగుబాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్నామ్నాయాలను సిఫార్సు చేయాలని కమిటీకి సూచించింది.

పెద్ద ప్రాజెక్టులు కట్టినప్పుడు చిన్న సమస్యలు రావడం సహజం

హైదరాబాద్, మార్చి 03 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్‌పై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో నేతలతో సమావేశం నిర్వహించారు కేసీఆర్. ఈ సమావేశంలో మాట్లాడుతూ పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టినప్పుడు చిన్న చిన్న సమస్యలు రావడం సహజమని, ప్రాబ్లమ్స్ వస్తే వాటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సూచించారు. నోట్లో ఒక పన్ను పాడైతే చికిత్స చేసుకుంటాం తప్ప.. మొత్తం పళ్లు పీకి వేసుకోలేమం కదా అని అన్నారు.

నగరంలో సున్నా కరెంట్ బిల్లులకు రంగం సిద్ధం

హైదరాబాద్, మార్చి 03 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మరో హామీని అమలులోకి తెచ్చింది. నగరంలో సున్నా కరెంట్ బిల్లులకు రంగం సిద్ధమైంది. విద్యుత్తు బిల్లులతో తెల్ల రేషన్ కార్డు అనుసంధానమైన వినియోగదారులకు గృహజ్యోతి వర్తించనుంది. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడకం ఉన్న అందరికీ ఈ నెల సున్నా బిల్లు రానుంది. ఈ మేరకు బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. అందుకోసం కొత్త బిల్లింగ్ యంత్రాలు కొనుగోలు చేశారు. వీటి పనితీరును ఇప్పటికే పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. టెస్టింగ్ కోసం సున్నా బిల్లులు జారీ చేసి చూశారు. అంతా సవ్యంగానే ఉన్నట్లు ఇంజినీర్లు నిర్ధారించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి 1 శుక్రవారం నుంచి ఈ ప్రక్రియ అన్ని సెక్షన్లలో ప్రారంభించాలని సీఎండీ ఆదేశించారు. గురువారం అర్ధరాత్రి వరకైనా సరే ఫిబ్రవరి నెల ఖాతాలను ముగించి.. మార్చి వివరాలను బిల్లింగ్ యంత్రాల్లో లోడ్ చేయాలని ఆదేశించారు.

ఇద్దరు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల పేర్ల ఖరారుకు తెలంగాణ భవన్ లో సమీక్షా

మొదటి పేజీ తరువాయి

చేయనున్నారు. 10వ తేదీన కరీంనగర్ మెడికల్ కాలేజీ మైదానంలో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ నియోజకవర్గాలపై కేసీఆర్ సమీక్ష చేపట్టారు. కరీంనగర్ లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు కేసీఆర్. కరీంనగర్ లో గత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన బి.వినోద్ కుమార్ కే మరోసారి అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థి ఎంపిక దాదాపుగా ఖరారైనట్లు చెప్పుకోవచ్చు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఈ రెండు పేర్లపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

సమ్మక్క తల్లికి చీటి రాసిన భక్తురాలు

హన్మకొండ, మార్చి 03 (తీన్మార్ న్యూస్): గిరిజనుల ఆరాధ్య దైవం సమ్మక్క సారాలమ్మ జాతర ఘనంగా ముగిసిన విషయం తెలిసిందే.. కాగా అమ్మ వార్లకు భక్తులు భారీగా కానుకలు సమర్పించారు. హన్మకొండ లష్కర్ బజార్ టీటీడీ కల్యాణ మండపంలో హుండీ లెక్కించారు. నగదదే కాక బంగారం కూడా భారీగా భక్తులు సమర్పించారు. అందులో ఓ భక్తురాలు కోరిక కోరారు. తన కోరిక తీర్చాలని అమ్మవారికి చీటి రాశారు. సమ్మక్క, సారాలమ్మను గిరిజనులే కాక అందరూ కొలుస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. అమ్మ వారికి బెల్లం (బంగారం) సమర్పించి కోరిక తీర్చాలని వేడుకుంటారు. అమ్మవారి హుండీలో చీటి కనిపించింది. అందులో ఓ మహిళ తన భర్త గురించి రాసింది. బెట్టింగ్ మానేశయాలని చీటిలో రాసింది. పాపం బెట్టింగ్ వల్ల ఆ వివాహిత ఎంత ఇబ్బంది పడిందో. అందుకే అమ్మవారికి ఏకంగా చీటి రాసి వేడుకుంది. తన అక్క కుమారుడికి ఐఐటీ సీటు రావాలని కోరుకుంది. అలా రెండు కోరికలను చీటి ద్వారా అమ్మవారిని కోరింది. సమ్మక్క సారాలమ్మ హుండి లెక్కింపును గురువారం దేవదాయ శాఖ అధికారులు ప్రారంభించారు. మొదటి రోజు రూ.3.15 కోట్ల ఆదాయం వచ్చింది. రెండో రోజు శుక్రవారం 2.98 కోట్ల ఆదాయం రాగా, మూడో రోజు రూ.3.46 కోట్ల ఆదాయాన్ని లెక్కించారు. మొత్తం 317 హుండీలను లెక్కించగా రూ.9.60 కోట్ల ఆదాయం వచ్చిందని ఈవో రాజేంద్రం వివరించారు. 71 ఇనుప హుండీల్లో కరెన్సీ, చిల్లర నాణెలు, వెండి, బంగారాన్ని వేరు చేశామని వెల్లడించారు.

జాకారం గట్టమ్మ దేవాలయంలో ముదిరాజ్'లే పూజారులు

మొదటి పేజీ తరువాయి

సేవా పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షులు ఈర్ల చేరాలు అధ్యక్షతన, గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ 1953 సం.లో గట్టమ్మ దేవాలయం ఏర్పాటు చేసుకుని ముదిరాజులే పూజలు నిర్వహించేవారు అని, 1998 సంవత్సరంలో ములుగు ప్రాంతం వారు అది వాళ్ల ఏరియా అని అనడంతో సర్వే చేయించగా అది జాకారం గ్రామ పరిధిలోనిదేనని అప్పటి అధికారులు సర్వే రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ నాయకపోడు సేవా ట్రైబల్ సంఘం రి.నెం.1082/93 అనేది సృష్టించి అప్పటి కలెక్టర్ ని మోసం చేసి కోర్టు నుండి స్టే తెచ్చుకున్నారు. అసలు 1082/ 93 అనే సంఘం అప్పటి ఆదిలాబాద్ జిల్లా మందమర్రి పేరున ఉందని అదే పేరుతో ములుగు జిల్లాలో సంఘం ఉన్నట్లు సృష్టించి కోర్టు ను తప్పుదోవ పట్టించినందుకు అప్పట్లో కొందరికి జైలు శిక్ష కూడా పడిందని అన్నారు.2000, 2002 సం లో అలాగే 2009 సం.లో కేస్ లన్ని నాయకపొడు (గిరిజన) సేవా సంఘం ములుగు పేరుతో కే. లక్ష్మయ్య, ఆకుల మొగిలి పేరుతో వేశారు. (తప్పుడు సొసైటీ) మందమర్రి సంఘం పేరుతో వేయడం అలాగే కోర్టులో వారు హాజరు కాకపోవడంతో అవన్నీ కొట్టివేయబడినవి. 2010 సం లో GP/WGL/180/2010, తేదీ 24.12.2010 న గవర్నమెంట్ ప్లీడరు వరంగల్ వారు గట్టమ్మ దేవాలయంలో ముదిరాజ్ లే పూజారులు అని లీగల్ ఒపీనియన్ ఇవ్వడం జరిగింది. మళ్ళీ అప్పటి నుండి ఇప్పటి వరకు కోర్టు చుట్టూనే తిరుగుతూ ఈర్ల చేరాలు అండ్ దండ బోయిన రఘుపతి పేర్ల మీద Write Petition 4122/2024 ప్రకారం 15.%బా%2.2024 న జాకారం గట్టమ్మ దేవాలయంలో ముదిరాజ్ లే పూజారులు అని తీర్పు ఇస్తూ ఈ కాపీలను ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణ కు,స్థానిక ములుగు కలెక్టర్ కి, స్థానిక RDO లకు పపండం జరిగింది.

ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే స్పందించి గట్టమ్మ దేవాలయంలో లో ముదిరాజ్ లే పూజారులు అని కోర్టు ఇచ్చిన ఉత్తరువులను అమలు చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలనీ మెపా డిమాండ్ చేస్తోందని, ఇక నుంచి జాకారం ముదిరాజ్ లు ఐక్యత తో ఉండి మన హక్కుల కోసం పోరాటాలు చేయాలని, ఈ కార్యక్రమంలో మహిళలు ముందుకు రావడం సంతోషం అని, వీరికి మద్దతుగా మెపా ఎల్లప్పుడూ ఉంటుందని, అలాగే అన్ని ముదిరాజ్ సంఘాలు కూడా మద్దతుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం కేసులో ట్విస్ట్

హైదరాబాద్, మార్చి 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం హయాంలో ప్రతిష్టత్మాకంగా అమలైన గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం కేసులో మరో ట్విస్ట్. అవకతవకల్లో మరో జాయింట్ డైరెక్టర్ హస్తం ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఇప్పటికే నలుగురు ప్రభుత్వ అధికారులు అరెస్ట్ అయ్యారు. ఆ నలుగురు అధికారులను ఏసీబీ మూడు రోజుల పాటు విచారించిన క్రమంలో జాయింట్ డైరెక్టర్ పాత్ర బయటపడింది. రికార్డ్‌ల్లోకి బీనామీ ఖాతాల వివరాలను జేడీ లెక్కించారు. మొయినుద్దీన్ నుంచి లక్షల రూపాయలు ఫేవర్‌గా జాయింట్ డైరెక్టర్ తీసుకున్నారు. రైతుల డబ్బులు కొట్టేసి మొయినుద్దిన్, అతడి కుమారుడు ఇక్రం విదేశాలకు పారిపోయారు. దీంతో ఏసీబీ అధికారులు జాయింట్ డైరెక్టర్‌కు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు. కాగా గొర్రెల పంపిణీ పథకం బిల్లు చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడ్డ కేసులో ప్రధాన నిందితులైన సయ్యద్ మొహిదొద్దీన్, అతని కుమారుడు ఇక్రముద్దీన్ అహ్మద్ విదేశాలకు పరారయ్యారు. విదేశాల్లో నక్కి బాధిత రైతులకు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. కేసు వెనక్కి తీసుకోవాలని, లేదంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. దీంతో ఈ తండ్రీకొడుకులపై లుకౌట్ నోటీసు జారీ చేసేందుకు అవినీతి నిరోధక శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. రైతుల వద్ద నుంచి గొర్రెలను కొనుగోలు చేసి.. అందుకు సంబంధించిన రూ. 2.10 కోట్లను వారి ఖాతాల్లో జమ చేయకుండా దారి మళ్లించిన కేసులో ఏసీబీ అధికారులు ఇప్పటికే నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మరికొందరిని కూడా అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. రూ.2.10 కోట్ల బిల్లు చెల్లింపు వరకే ఇది పరిమితం కాలేదని, మరికొంత మంది రైతుల నుంచి పెద్దమొత్తంలో నిధులు దారి మళ్లించినట్లు ఏసీబీ ప్రాథమిక విచారణలో గుర్తించింది. విదేశాల్లో నక్కిన తండ్రీకొడుకుల్ని విచారిస్తే అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ కేసు ఏసీబీ వద్దకు చేరుకునేటప్పటికే ప్రధాన నిందితులిద్దరూ విదేశాలకు పరారయ్యారు.

నగరంలో కొరడా ఝుళిపించిన డ్రగ్ కంట్రోల్ అధికారులు

హైదరాబాద్, మార్చి 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆదివారం తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్, నల్గొండ రెండు జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసి నకిలీ మందులపై కొరడా జులిపించారు. తప్పుడు ప్రకటనలు ఇస్తున్న షాపులపై అధికారులు దృష్టి సారించారు. హైదరాబాద్‌లోని శాలిబండలో నకిలీ లేబుల్స్‌తో ఆయిల్ నిల్వలను తయారు చేస్తున్న ఓ ఇంట్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం జబ్బులు మాయమవుతాయంటూ తప్పుడు ప్రకటనలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అయో ఆర్గానిక్ ఆల్మండ్ ఆయిల్, ఆయో ఆర్గానిక్ వాల్‌నట్ ఆయిల్, అయో ఆర్గానిక్ కలోంజి ఆయిల్స్ పేరిట నకిలీ లేబుల్స్ సృష్టించి మార్కెట్‌లోకి తీసుకొస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు తెలిపారు. పక్కా సమాచారంతో నకిలీ ఆయిల్స్ తయారు చేసే కేంద్రాలపై రైడ్స్ చేశామని చెప్పారు. నిర్వాహకుల దగ్గరి నుంచి పెద్దమొత్తంలో ఆయిల్ నిల్వలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటి విలువ రూ. 21 వేలు ఉంటుందన్నారు. అలాగే నల్గొండలో ఇర్కిగూడెం గ్రామం దామెరచర్ల మండలంలో తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆర్ఎంపీ దాసరి మల్లయ్య మెడికల్ షాపు నిర్వహిస్తున్నారని డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలిపారు. షాపులో 41రకాల నకిలీ టాబెట్లను సీజ్ చేశారు. వీటి విలువ రూ. 45వేలు ఉంటుందని అధికారులు వివరించారు. పట్టుబడ్డ యాంటీ బయోటిక్స్, స్టెరయిడ్స్, అనాల్జెసిక్స్, దగ్గు సిరప్‌లు, యాంటీ అల్సర్, యాంటీ డయాబెటిక్స్, యాంటీహైపెర్టెన్సివ్స్ మందులు ఉన్నాయని డ్రగ్ కంట్రోల్ అధికారులు పేర్కొన్నారు.

ఓయూలో విద్యార్థుల ఆందోళనలు

తెలంగాణ బ్యూరో, మార్చి 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే కాంగ్రెస్ పార్టీ పాలనపై అక్కడక్కడ వ్యతిరేకత రావడం ఈ మధ్య కాలంలో చాలా సందర్భాల్లో చూస్తూనే ఉన్నాం. కాంగ్రెస్ పార్టీపై వివిధ రంగాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వాపోతున్నారు. హైకోర్టు నిర్మాణానికి మా భూమి ఇవ్వొద్దంటూ గత కొద్దిరోజులుగా అగ్రికల్చర్ యూనివర్శిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడం చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు డీఎస్సీలో పీఈటీ పోస్టులు పెంచాలని ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ ఎదుట స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మెగా డీఎస్సీని విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా ఈ డీఎస్సీ నోటిఫికేషన్లో పీఈటీ పోస్టులను పెంచాలని స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేస్తూ ఓయూలోని ఆర్ట్స్ కళాశాల ముందు ఆమరణ నిరాహార దీక్షకు పునుకున్నారు విద్యార్థులు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు విద్యార్థులు దీక్ష చేస్తున్న ప్రాంతానికి చేరుకుని వారిని అక్కడి నుంచి ఖాళీ చేయాలని సూచించారు. కానీ విద్యార్థులు ససేమిరా అనడంతో ఓయూ పీఎస్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. తమ ఉద్యోగాల కోసం శాంతియుతంగా నిరసన చేస్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాపాలన కాదు దగా పాలన అని విద్యార్థి నాయకులు మండిపడ్డారు.

ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 25వేల ఉద్యోగాల భర్తీ

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు అధిగమించి, ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించామని తెలిపారు. తెలంగాణలో 2019 ఆగస్టు ఒకటో తేదీ నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే వరకు ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చిన చరిత్ర లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటుందన్నారు. ఆరు గ్యారెంటీల హామీల అమలులో అలసత్వం లేకుండా ఉద్యోగులు పారదర్శకంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని భట్టి విక్రమార్క చెప్పారు. తమ ప్రభుత్వం టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసిందని తెలిపారు. ఇప్పటికే తాము గ్రూప్-1, డీఎస్సీ, తదితర ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తుల్లోనూ నోటిఫికేషన్లు ఉంటాయని తెలిపారు.

పాతబస్తీకి పరుగులు పెట్టనున్న మెట్రో రైలు

హైదరాబాద్, మార్చి 03 (తీన్మార్ న్యూస్): పాతబస్తీకి మెట్రో మోక్షం లభించనుంది. ఓల్డ్ సిటీకి మెట్రో సేవలు అంశం గత పదేళ్లుగా కేవలం చర్చలకే పరిమితమైంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎట్టకేలకు ఆ ఏరియాలో మెట్రో రైలు పరుగులు పెట్టనుంది. హైదరాబాద్ మెట్రో రైలు పనులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 7న శంకుస్థాపన చేయనున్నారు. పాతబస్తీ ఫలకునామాలో మెట్రో పనులు ప్రారంభించాలన్న ముఖ్యమంత్రి నిర్ణయంపై పాతబస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాగోల్, ఎల్‌బీ నగర్ మెట్రో స్టేషన్‌లను కలుపుతూ ఎల్‌బీ నగర్ నుంచి పాతబస్తీ మీదుగా ప్రతిపాదిత సవరించిన ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ కోసం ట్రాఫిక్ అధ్యయనాలు, సవివర ప్రాజెక్టు నివేదికలు వేగవంతం చేయాలని జనవరిలో హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు లేకుండా, అలాగే నిర్మాణ వ్యయాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలా ఉండగా హైదరాబాద్ మెట్రో రైల్ సికింద్రాబాద్‌లోని జెబిఎస్ మరియు పాతబస్తీలోని ఫలక్‌నుమాను కలుపుతూ గ్రీన్ లైన్‌ను పూర్తి చేయడానికి సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షమ్‌షీర్‌గంజ్ మరియు ఫలక్‌నుమా వంటి ముఖ్యమైన ల్యాండ్ మార్క్‌లకు సమీపంలో ఐదు మెట్రో స్టేషన్ల కోసం తాత్కాలిక స్థానాలను గుర్తించింది. 2017లో హైదరాబాద్ నగరంలో మెట్రో సేవలు ప్రారంభించినప్పటికీ ఎంఐఎం అభ్యంతరాల కారణంగా మహాత్మా గాంధీ బస్టాండ్ వద్ద మెట్రో మెట్రో పనులు ఆగిపోయాయి. ఎఐఎంఐఎం సూచించిన ప్రత్యామ్నాయ మార్గానికి ఎల్‌అండ్‌టి అంగీకరించకపోవడమే కాకుండా, అగ్రిమెంట్ గడువు ముగిసిపోవడంతో పాటు ప్రాజెక్టు వ్యయం కూడా పెరిగిపోవడంతో పనిని పూర్తి చేయడంలో అసమర్థతను వ్యక్తం చేసింది. పాతబస్తీ మెట్రో పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అవసరమైన నిధులను ముఖ్యమంత్రి విడుదల చేయాలని, వీలైనంత త్వరగా మెట్రో సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఓల్డ్ సిటీ ప్రజలు కోరుతున్నారు.